క్లుప్తంగా

మంత్రి సీతక్క పరామర్శ



పరకాల : పట్టణంలోని సీఎస్ఐ కాలనీకి చెందిన ములుగు డీపీఓ ఒంటేరు దేవరాజు తండ్రి ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క శుక్రవారం పరామర్శించారు. దేవరాజు తండ్రి సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన మొదటిసారి సీతక్క పరకాలకు రావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెను కలిసేందుకు పోటీపడ్డారు.

ఎస్సీ హాస్టల్‌ను కొనసాగించాలి

ఐనవోలు : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను కొనసాగించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీకి చెందిన నాయకులు గురువారం అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌లో గతంలో సగభాగం తహసీల్దార్ కార్యాలయానికి వినియోగించుకుంటుండగా ప్రస్తుతం మిగతా భాగంలో ఎంపీడీఓ కార్యాలయ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారన్నారు. అయితే ఎస్సీ హాస్టల్‌లో జీరో స్ట్రెంత్ ఉన్న కారణంగా హాస్టల్‌ను పూర్తిగా రద్దు చేయొద్దని కోరారు. ఏసీతో పాటు డీడీ శ్రీలత, ఇతర అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఉపాధ్యక్షుడు రాగూర్, విష్ణు, ఎల్లస్వామి, ఏసోబు, ప్రవీణ్, జైపాల్, వంశీ, కుమారస్వామి బాబు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం



సాక్షి స్పందన

నడికూడ : మండలంలోని గొల్లపల్లి మలపు వద్ద పైప్‌లైన్ మరమ్మతు కారణంగా కొంతభాగం సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ వదిలేశాడు. దీంతో వాహనాలకు అంతరాయం ఏర్పడగా సాక్షి దినపత్రికలో శుక్రవారం 'సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి' కథనాన్ని ప్రచురించింది. స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. త్వరలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి బస్సు సర్వీసును పునరుద్ధరిస్తామని తెలిపారు.

సన్మానం

వర్ధన్నపేట : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బానోత్ చందర్‌ను బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శుక్రవారం సన్మానించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎస్సైను తొలుత వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. అనంతరం శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమాల్లో నాయకులు తూళ్ల కుమారస్వామి, మార్గం భిక్షపతి, సిలువేరు కుమారస్వామి, ఏరుకొండ వేణుగోపాల్‌రావు, ఆరెల్లి అంజన్‌రావు, కొండేటి శ్రీనివాస్, పిట్టల రాజు, గబ్బెట బాబు, కిషన్‌రావు, కొండేటి సత్యం, ఐత రవి, పెద్దూరి రాజ్‌కుమార్, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.1.60 లక్షలు

గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి హుండీల ద్వారా రూ.1.60 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేషగిరి తెలిపారు. ఆలయంలో హుండీలను దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ శేషగిరి వివరాలు వెల్లడించారు. మొత్తం లక్ష 60 వేల 532 రూపాయలు సమకూరిందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, అర్చకులు తితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ స్కూళ్లలో సెలవుల్లోనూ తరగతులు'

నర్సంపేట : పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా దసరా సెలవుల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినా కొన్ని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా డీఈఓ, ఎంఈఓలకు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

నిరంతర వైద్యసేవలపై నిర్లక్ష్యం

- పండుగలప్పుడే 24 గంటల వైద్యం
- హామీలతోనే సరిపెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఐనవోలు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి తేవడంతోపాటు 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజలు విన్నవించుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం ఉండటంతో సంక్రాంతి నుంచి ఉగాది పండుగ వరకు లక్షలాది మంది భక్తుల రద్దీ ఉంటుందని, 24 గంటలు వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగు రోజులే 24 గంటల వైద్యం

ప్రతీ సంవత్సరం మల్లన్న జాతర సందర్భంగా జనవరి 13 నుంచి 16 వ తేదీ వరకు మల్లన్న ఆలయంలో 24 గంటల వైద్య సేవలను మూడు షిఫ్టులుగా అందిచేందుకు జిల్లా వైద్యాధికారులు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. కానీ జాతర సమయం అనంతరం 24 గంటల వైద్య సేవలకు బ్రేక్ పడుతోంది. గతంలో నాలుగు రోజులు మాత్రమే భక్తుల రద్దీ విపరీతంగా ఉండేది. కానీ ప్రస్తుతం జాతర మూడు నెలలే కాకుండా నిరంతరాయంగా బుధ, ఆదివారాల్లో భక్తులు ఆలయ సందర్శనకు ఒక రోజు ముందుగానే కుటుంబ సమేతంగా వచ్చి ఆలయం వద్ద బస చేస్తున్నారు. సంక్రాంతి పండుగ నాలుగు రోజల తర్వాత సమయాల్లో అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడంతో రాత్రి సమయంలో వైద్య సహాయం అవసరమైతే 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వరంగల్ పట్టణానికి వెళ్లాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

26,235 మంది జనాభాతోపాటు భక్తులు

ఈ పీహెచ్‌సీలో పరిధిలో 10 గ్రామపంచాయతీలు, 20 అనుబంధ గ్రామాలు, 4 ఆయుష్మాన్ ఆరోగ్య వైద్యశాఖల పరిధిలో 26,235 మంది జనాభా ఉన్నారు. అయితే ఈ జనాభాకు తోడు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు నిత్యం మల్లన్న సన్నిధికి వస్తుంటారు. ఆలయంలో కోతుల బెడద అధికంగా ఉండటంతో కోతుల దాడి వలన భక్తులు గాయపడిన సంఘటనలూ ఉన్నాయి.

పట్టింపు ఏదీ..

గతంలో ఈ పీహెచ్‌సీలో ఓపీ సరిగా చూడరని, గర్భిణులను పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. ప్రస్తుతం ఐనవోలు పీహెచ్‌సీలో నిత్యం 100 మందికి పైగా ఓపీ చూస్తున్నారు. వైద్య సేవలు గతంతో పోలిస్తే చాలా మెరుగవడంతో అనేక మంది రోగులు, గర్భిణులు పీహెచ్‌సీలో వైద్య సేవలు పొందుతున్నారు. అయితే 4 ఆయుష్మాన్ ఆరోగ్య వైద్యశాలకు ముగ్గురు డాక్టర్లు మాత్రమే సేవలు అందిస్తుండగా ఒక పోస్ట్ ఖాళీ ఉంది. అలాగే నందనం ఫస్ట్ ఏఎన్ఎం, సింగారం సెకండ్ ఏఎన్ఎం పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. అధికారులు దృష్టిసారించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం

గతంలో పోల్చితే పీహెచ్‌సీ నుంచి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఒక్కోరోజు 150 ఓపీ చూస్తున్నాం. బ్లడ్, యూరిన్ తదితర టెస్టులు ఇక్కడే చేస్తున్నాం. గర్భిణులకు నెలవారి పరీక్షలు చేస్తూ తల్లిబిడ్డల క్షేమం కోసం ఐరన్, విటమిన్ ట్యాబ్లెట్లు అందిస్తున్నాం.

– శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్, ఐనవోలు

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

నడికూడ : పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం అవుతాయని పీహెచ్‌సీ వైద్యాధికారి డా.స్వాతి అన్నారు. మండలంలోని నర్సక్కపల్లిలో శుక్రవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి రోగులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులతోపాటు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే శుభ్రమైన నీటిని తాగాలని అన్నారు. అప్పుడే వ్యాధులు దరిచేరవని అన్నారు. జ్వరం వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ, ఎఎన్ఎం క ల్పన, హెల్త్ అసిస్టెంట్ కిశోర్ పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను అతడి తండ్రి కేవ్లానాయక్ ఇటీవల మృతి చెందిన క్రమంలో మండలంలోని బాలాజీతండాలోని నివాసంలో బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం పరామర్శించారు. తొలుత హరీశ్‌రావుతోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, తదితరులు కేవ్లానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం శంకర్‌నాయక్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్‌కు చెందిన పాలికోజు శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు అరూరి రమేశ్ శుక్రవారం పరామర్శించారు. తొలుత శంకరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా నాయకులు వనంరెడ్డి, గూడ నరేందర్ వర్మ, తొర్రి లక్ష్మణ్ యాదవ్, కట్రోజు రాజు, బొట్ల మధు, విశ్వబ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షుడు అరిగెల రామకృష్ణ, రమేశ్, సుమన్, రాజు, హరీశ్, సత్యం పాల్గొన్నారు.

సఖి సేవలను వినియోగించుకోవాలి



సఖి పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సభ్యులు, మహిళలు

శాయంపేట : సఖి సేవలను బాధిత మహిళలు వినియోగించుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ హరిత అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం సీసీపీఓ ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులకు సఖి కేంద్రంపై అవగాహన కల్పించారు. సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయాలతో పాటు తాత్కాలిక వసతి అందిస్తున్నామన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలను మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. గృహహింస, పనిచేసేచోట వేధింపులు, చదువుకునే యువతులు వేధింపులకు గురవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు సఖి కేంద్రానికి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం సఖి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై అశోక్

దామెర : శాంతియుత వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకోవాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. మండలంలోని కోగిల్వాయిలో శుక్రవారం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ, దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి దసరా వేడుకల్లో పాల్గొనవద్దని సూచించారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అనవసరమైన గొడవల్లో తలదూర్చి కేసులపాలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువకులకు సూచించారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలు తమ బంగారు ఆభరణాలు ధరిస్తే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండుగకు పొరుగూరికి వెళ్లే వారు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డీజేల నిషేధం

గీసుకొండ : మండలంలో డీజేను నిషేధించినట్లు సీఐ బాబులాల్ స్పష్టం చేశారు. ఇక నుంచి అధిక సౌండ్‌తో డీజే పెడితే బాధ్యులను చట్టప్రకారం జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీజే నిర్వాహకులకు శుక్రవారం ఆయన కౌన్సెలింగ్ చేశారు. తొలుత తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. అధిక సౌండ్‌తో డీజే పెట్టడాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డీజే పెడితే ఏడాది జైలుతోపాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తామని తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



పెద్దకోడెపాకలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న డీఈ రవీందర్

శాయంపేట : అమ్మ ఆదర్శ పనులను త్వరగా పూర్తిచేయాలని టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ డీఈ రవీందర్ అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గల అమ్మ ఆదర్శ పాఠశాల సివిల్ పనులను శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మిగిలిన పనులు ఉంటే రెండో విడతలో పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజమణి, ఎంపీడీఓ ఫణిచంద్ర పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

చెన్నారావుపేట : మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. గ్రామానికి చెందిన గొస్కుల ప్రభాకర్ తన మొక్కజొన్న లోడ్‌ను నర్సంపేటలోని మార్కెట్‌కు చేర్చి వస్తుండగా గ్రామ శివారులో కారు ఎదురుగా రావడంతో తప్పించే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ అప్రమత్తంగా ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

ఐనవోలు : ప్రజా సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. మండలంలోని ముల్కలగూడెం గ్రామంలో సీపీఎం మహాసభ బండి పర్వతాలు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని గతంలో సీపీఎం పార్టీ వినతిపత్రాలు అందించడంతోపాటు ఆందోళనలు చేసిందని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించలేదని అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసేంతవరకు పోరాడుతామని అన్నారు. అలాగే గర్మిళ్లపల్లి, వెంకటాపూర్ గ్రామాలను జఫర్‌ఘడ్ పీఎస్ పరిధి నుంచి ఐనవోలు పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, సీపీఎం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారులోని లచ్చినాయక్ తండాలోని గుడుంబా స్థావరాలపై ఏఎస్ఐ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శుక్రవారం దాడి నిర్వహించారు. జాటోతు భద్రు తయారు చేసిన 80 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.

వనమాలకనపర్తిలో వెదజల్లుతున్న దుర్గంధం



సీసీ రోడ్డుపై చేరిన మురుగునీరు

ఐనవోలు : మండలంలోని వనమాలకనపర్తి గ్రామంలోని 9వ వార్డులో సీసీ రోడ్డుపై నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపైకి మురుగునీరు చేరుతుందని, వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

ముగ్గురిపై కేసు నమోదు



పరకాల : నిషేధిత అంబార్, గుట్కా ప్యాకెట్లు నిల్వచేసిన పట్టణంలోని దుకాణాలు, అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసిన దుకాణాలపై వరంగల్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. టాస్క్‌పోర్స్ ఏసీపీ ఆదేశాల మేరకు సీఐ రవికుమార్, ఎస్సై శరత్‌కుమార్, పరకాల పోలీసులు సంయుక్తంగా వేర్వేరు దుకాణాల్లో జరిపిన దాడుల్లో రూ.12లక్షల39వేల విలువచేసే బాణసంచాతో పాటు రూ.2లక్షల35వేల 570 విలువచేసే నిషేధిత గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భూపాలపల్లి రోడ్డులోని విప్రో డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్, వైశ్య కిరాణం యాజమాని రవీందర్‌తోపాటు బొడ్రాయి సమీపంలోని కావ్య కిరాణం యాజమాని సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నలుగురు గుడుంబా విక్రయదారుల బైండోవర్

రూ. 1.20 లక్షల జరిమానా



డిప్యూటీ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు

ఎల్కతుర్తి : భీమదేవపల్లి మండలం రామ్‌నగర్ తండాకు చెందిన భూక్య లక్ష్మి, తేజావత్ మీనా, భూక్య రఘు, భూక్య కనుకమ్మ గత నెల 29వ తేదీన గుడుంబా అమ్మకాలు జరుపుతూ ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడ్డారు. కాగా వీరిని శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని డిప్యూటీ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా ఒక్కరికి రూ.30వేల చొప్పున నలుగురికి లక్షా 20వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా గుడుంబా విక్రయాలు చేపడితే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా గుడుంబా విక్రయాలు జరిపినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై మమత, సిబ్బంది ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



పత్తిపాకలో బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ రాజమణి

శాయంపేట : సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను పురస్కరించుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజమణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పత్తిపాక, మైలారం, శాయంపేట గ్రామాలను ఆమె సందర్శించారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలను పరిశీలించి మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. చెరువుల వద్దకు చిన్నపిల్లలు వెళ్లకుండా బారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ఉన్నారు.

ప్రజాపాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న శివ

శాయంపేట : ప్రజాపాలనను గాలికొదిలేసి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, సినిమా హీరోహీరోయిన్ విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విమర్శించడం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అవివేకానికి నిదర్శనమన్నారు. కొండా సురేఖకు రాజకీయ భిక్ష పెట్టిందే కేసీఆర్ అని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగకు గతంలో మాజీ సీఎం కేసీఆర్ మహిళలకు చీరెలు పంపిణీ చేస్తే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖ తొలిసారిగా శాయంపేట నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి శాయంపేట మండలానికి చేసిందేమి లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ విమర్శలు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి చేసేందుకు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాడిశెట్టి గణేశ్, గాజె రాజేందర్, అశోక్, రమేశ్, వీరయ్య, వెంకట్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మచారిణి అలంకరణలో దుర్గామాత



గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి



ఆత్మకూరు : బ్రహ్మచారిణి అలంకరణలో దుర్గామాత



దామెర : గాయత్రిదేవి అలంకరనలో అమ్మవారు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ భజన మండలి ఆధ్వర్యంలో దుర్గాశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రెండోరోజు బ్రహ్మచారిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ఎస్‌పీటీ యూత్, శ్రీ శివ మార్కండేయ, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణల్లో నిర్వహిస్తున్న శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవి గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త రాజ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం జరిపించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో దుర్గామాత శుక్రవారం గాయత్రిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ప్రధాన అర్చకుడు నాగిళ్ల రాజుశర్మ వేద మంత్రోచ్చరణల నడుమ కుంకుమ పూజ నిర్వహించగా భక్తులు పెద్దెత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. దుర్గామాత మాలదారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

పిల్లలను తల్లిదండ్రులు పర్యవేక్షించాలి



మాట్లాడుతున్న పల్లెపాడు దామోదర్

ఆత్మకూరు : పిల్లలు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల నాయకులకు లింగాధారిత హింస నివారణ, మహిళా రక్షణ వ్యవస్థల అనుసంధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థలు సంతోషంగా ఉన్నప్పుడే సమాజంలో శాంతి, పరస్పర సేవాభావం కలిగి ముందు తరాలకు కుటుంబ వ్యవస్థపై గౌరవం, నమ్మకం ఉంటుందన్నారు. పిల్లల మొబైల్‌ఫోన్ల వినియోగంపై తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎల్కటి రజిత, ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, ఆత్మకూరు ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, కవిత, అంగన్‌వాడీ టీచర్ స్వరూప జయ, శ్రీవిద్య, సురేష్ పాల్గొన్నారు.

సౌండ్ సిస్టం అందజేత

శాయంపేట : మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ సభ్యులకు గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు కుక్కల భిక్షపతి రూ. 40వేల విలువచేసే సౌండ్‌సిస్టం అందించారు. బతుకమ్మ వేడుకలకు వినియోగించాలని కోరారు. రాజేందర్, సదయ్య, రమేశ్, పురుషోత్తంరెడ్డి, కొమురయ్య, పైడి, సునిల్, శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.